ఏఎంసీని సందర్శించిన మంత్రి

యార్డులను పరిశీలిస్తున్న మంత్రి పొంగులేటి

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 13: మండలంలోని మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్‌ను రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం సందర్శించారు. మార్కెట్‌లో జరుగుతున్న నిర్మాణ పనులను మంత్రి నిశితంగా పరిశీలించారు. మార్కెట్‌కు మిర్చిపంట రాక ప్రారంభం అయినందున త్వరితగతిన మిగిలిన నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మార్కెట్‌కు పంటను తీసుకవస్తున్న రైతులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలన్నారు. రెండో రోజు మార్కెట్లో జరిగిన క్రయ విక్రయాలను రాష్ట్ర మార్కెటింగ్‌శాఖ జాయింట్ డైరెక్టర్ ఉప్పల శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ బైరు హరి నాథ్‌బాబుతో కలిసి పర్యవేక్షణ చేశారు. పంటను తీసుకవచ్చిన ఏ భద్రమ్మ అనే మహిళా రైతుకు వారు పుష్పగుచ్చాలు అందజేసి సత్కరించారు. ఉదయం జరిగిన మిర్చి క్రయ విక్రయాల్లో గరిష్ట ధర క్వింటాల్ రూ13,811 ధర పలికిందని మార్కెట్ సెక్రటరీ పీ వీరాంజనేయులు తెలిపారు. మార్కెటింగ్‌శాఖ డీఈ ఎల్లేష్, డీఎంవో ఎంఏ అలీం, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పలు కుటుంబలకు పరామర్శ

కూసుమంచి, ఫిబ్రవరి 13: కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో పలు కుటుంబాలను రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం పరామర్శించారు. చేగొమ్మకు చెందిన మల్లిడి నర్సయ్య మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. పాలడుగు పూర్ణచందర్‌రావు కుటుంబాన్ని, భైరవునిపల్లిలో గొల్ల శ్రీను భార్య చనిపోవడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు.

'మనలో చాలా కథలు కదులుతూ ఉంటాయి'

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 13: మనలో చలా కథలు కదులుతూ ఉంటాయని, ప్రతి మనిషి లోనూ అనేక జీవనానుభవన కథలు ఉంటాయని ప్రముఖ సాహిత్య విమర్శకులు డాక్టర్ ఏకే ప్రభాకర్ పేర్కొన్నారు. ఖమ్మంలోని ఎస్ఆర్‌బీజీఎన్‌ఆర్ కళాశాలలో తెలుగు-హిందీ- ఐక్యూసీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో 'కథ' వర్క్‌షాపును ప్రిన్సిపాల్ డాక్టర్ మహ్మద్ జాకీరుల్లా అధ్యక్షతన గురువారం నిర్వహించారు. తొలుత ఈస్తటిక్స్ కథలపై బీఏ విద్యార్థిని శృతి '35 కథల పరిచయ సమీక్ష పుస్తకం' కథాంశాన్ని ఆవిష్కరించారు. రవిమారుత్, రవికుమార్, నర్సమ్మ, గౌస్, సునంద, శాస్త్రి, బానోత్‌రెడ్డి, ప్రసేన్, డాక్టర్ సీతారాం పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు వడ్డెర సంఘం ఆర్థికసాయం

ఆర్థిక సహాయం అందజేస్తున్న వడ్డెర సంఘ నాయకులు

ఖమ్మం, ఫిబ్రవరి 13: ఖమ్మం త్రీటౌన్‌లో మరణించిన ఇద్దరు వడ్డెర కుటుంబ సభ్యులకు దహన సంస్కారాల నిమిత్తం వడ్డెర సంఘం నాయకులు గురువారం ఆర్థికసాయం అందజేశారు. వేముల వెంకటమ్మ, చల్లా వెంకమ్మ అనే వృద్ధులు అనారోగ్య కారణలతో గురువారం మరణించారు. విషయం తెలుసుకున్న వడ్డెర సంఘ అధ్యక్ష కార్యదర్శులు గుంజా శీను, కూరాకుల మల్లికార్జున్ వెళ్లి వారి భౌతికకాయాలకు నివాళులర్పించారు. అనంతరం ఒక్కో కుటుంబానికి రూ.10 వేల చొప్పున ఇద్దరు కుటుంబాలకు రూ.20 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

సీఎంఏలో 'సిరిచైతన్య' విద్యార్థి ప్రతిభ

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 13: నగరంలోని సిరిచైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసిన కే.రామ్‌చరణ్.. కాస్ట్ మేనేజ్‌మెంట్ అకౌంటింగ్ పరీక్షలో సత్తా చాటాడని కళాశాల ప్రిన్సిపాల్ జీ.సోమయ్య గురువారం తెలిపారు. సాధారణ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించడం ద్వారానే సీఎంఏ వంటి కోర్సుల్లో తమ విద్యార్థి ప్రతిభ కనబర్చినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సదరు విద్యార్థిని ప్రిన్సిపాల్ సోమయ్య, అధ్యాపకులు అభినందించారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యాచన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిష్టర్ తనఖా చేయించుకొని **వినుకొండ భారతి** W/o. రాంబాబు, **వయస్సు:**34సం॥లు, **వృత్తి:** గృహిణి, నివాసం: ఇ.నెం.6-18,అన్నారుగూడెం గ్రామం, తల్లాడ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైనహా ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, కల్లూరు సబ్ రిజిష్టార్ వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, తల్లాడ రెవిన్యూ మండల పరిధిలోని, అన్నారుగూడెం గ్రామపంచాయితీ ఏరియాలోని అన్నారుగూడెం రెవిన్యూ రికార్డు దాఖలా విస్తీర్ణము :211.1 చ॥గ॥ స్థలము లేదా 176.50 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెం:** 252/2024,నివేశన స్థలము మరియు దానిలో గల ఇంటి నెం. 6-55/1, నెంబరు గల ఆర్‌సిసి బిల్డింగ్ వైశాల్యం:144 చ॥అ॥ స్థిరాస్తినకు హద్దులు :**తూర్పు:** నా స్వంత స్థలము, **పడమర:** గ్రామపంచాయితీ రోడ్డు, **ఉత్తరము :** వినుకొండ బాబు గారి ఇల్లు, **దక్షిణము :** నా స్వంత స్థలము & గంతోటి మార్తమ్మ గారి స్థలము.

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

ఏపీఎం, ముగ్గురు సీసీల తొలిగింపు

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 13: విధుల నిర్వహణలో ఆక్రమణలకు పాల్పడినట్లు రుజువు కావడంతో తిరుమలాయపాలెం ఐకేపీ ఏపీఎం అలివేలు మంగమ్మ, ముగ్గురు సీసీలు నీరుడు దేవసుందరం, రేణుక, జైపాల్‌ను విధుల నుంచి తొలగించారు. అలివేలు మంగమ్మ మండల ఏపీఎంగా సుదీర్ఘకాలం పనిచేసి ఇటివలే వేంసూరుకు బదిలీపై వెళ్లింది. ఇక్కడ పనిచేసిన కాలంలో ఆమెపై వచ్చిన అవినీతి ఆరోపణల మేరకు డీఆర్‌డీఏ ఏపీడీ నూరిద్దీన్ విచారణ జరపగా ఆరోపణలు రుజువు కావడంతో, సీసీలకు సైతం ప్రమేయం ఉన్నట్లు తేలింది. దీంతో ఏపీఎం మంగమ్మ, ముగ్గురు సీసీలను సస్పెండ్ చేస్తూ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ ఈ నెల 11న ఉత్వర్వులు జారీ చేసినట్లు ప్రస్తుత ఏపీఎం వెంకటేశ్వర్లు తెలిపారు.

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

నీటి ప్రవాహానికి అడ్డు లేకుండా కాల్వలు శుభ్రం చేయాలి

మున్నేరు పరీవాహక ప్రాంత పర్యటనలో కలెక్టర్ ముజమ్మిల్

ఖమ్మం, ఫిబ్రవరి 13: ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. నీటి ప్రవాహానికి అడ్డు లేకుండా కాల్వలు శుభ్రం చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ శ్రీజతో కలిసి ఖమ్మం నగరంలో గురువారం పర్యటించిన కలెక్టర్.. మున్నేరు పరీవాహక ప్రాంతంలో పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. మంచికంటినగర్, బొక్కలగడ్డ ఏరియాల్లో మున్నేరు నది ప్రాంతంలో కాలినడకన వెళ్తూ ఆ ప్రాంత ప్రజలతో మాట్లాడారు. శానిటేషన్, తాగునీరు, విద్యుత్, ఉపాధి పనులు తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. డ్రెయిన్ల మరమ్మతులు పూర్తి చేయాలని, సీసీలు ఏర్పాటు చేయాలని, ప్రతి ఇంటికీ చెత్త సేకరణ వాహనం వచ్చేలా చర్యలు తీసుకోవాలని, చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు. స్థానిక మహిళలతో మాట్లాడుతూ.. స్వయం సహాక సంఘాల సభ్యులు చర్చించుకొని టైలరింగ్ సహా ఇతర వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేసుకుంటే రుణాలు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రభుత్వాసుపత్రిలో అందుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు మున్నేరు వద్ద రేణుక ఎల్లమ్మతల్లి దేవస్థానం దగ్గర ఉన్న సమ్మక్క - సారలమ్మ గద్దెల వద్ద కలెక్టర్, అదనపు కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. కేఎంసీ అసిస్టెంట్ కమిషనర్ షఫీ ఉల్లా పాల్గొన్నారు.

సమ్మక్క - సారలమ్మ గద్దెల వద్ద పూజలు చేస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్

'బ్యాలెట్ పేపర్ల ముద్రణకు కొటేషన్లు సమర్పించాలి'

ఖమ్మం, ఫిబ్రవరి 13: ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిమిత్తం బ్యాలెట్ పేపర్ల ముద్రణకు ఆసక్తి గల ప్రింటింగ్ ప్రెస్ బాధ్యులు ఈ నెల 17 మధ్యాహ్నం 2 గంటల్లోపు కొటేషన్లు సమర్పించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో సూచించారు. ప్రాదేశిక ఎన్నికల నిమిత్తం బ్యాలెట్ పేపర్ ముద్రణ చేసేందుకు ఆసక్తి కలిగిన ప్రింటింగ్ ప్రెస్‌ల బాధ్యులు వచ్చి.. రోజువారీ ముద్రణ సామర్థ్యం వంటి వివరాలతో కూడిన కొటేషన్లను జడ్పీ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఈ నెల 19న సాయంత్రం 4 గంటలకు జిల్లా కొనుగోలు కమిటీ ద్వారా ముద్రణ ధరలపై తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

మార్కెట్‌ను పరిశీలిస్తున్న ఆర్‌జేడీ శ్రీనివాస్

మిర్చి మార్కెట్‌ను పరిశీలించిన ఆర్‌జేడీ

రఘునాథపాలెం, ఫిబ్రవరి 13: ఖమ్మం వ్యవసాయ మార్కెట్ మిర్చి యార్డును రీజినల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్‌జేడీ) ఉప్పల శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. మిర్చి దిగుమతులు మార్కెట్‌కు అత్యధికంగా వస్తుండడంతో మంత్రి తుమ్మల ఆదేశాల మేరకు ఆయన మార్కెట్ పరిశీలనకు వచ్చారు. మార్కెట్‌కు వచ్చే మిర్చి బస్తాల క్రమబద్ధీకరణ కోసం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతేగాక మార్కెట్ ధరల పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. ఏ రోజుకారోజు తోలకాలు జరపాలని సూచించారు. ట్రాలీ అసోసియేషన్ బాధ్యులతో చర్చించారు. ఉన్నత శ్రేణి గ్రేడ్-1 కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, గ్రేడ్-2 కార్యదర్శి సుజన్‌బాబు, సహాయ కార్యదర్శి ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

అన్నం ఫౌండేషన్‌కు రూ.5 లక్షల సరుకుల వితరణ

ఆహార పదార్థాలను అందజేస్తున్న ట్రస్ట్ బాధ్యులు

రఘునాథపాలెం, ఫిబ్రవరి 13: హైదరాబాద్‌కు చెందిన రిలయబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగరంలోని అన్నం ఫౌండేషన్‌కు గురువారం రూ.5 లక్షల విలువైన బియ్యం, వంట సరుకులు, వంట స్టవ్ వితరణ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా జడ్జి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఫౌండేషన్ ద్వారా అన్నం శ్రీనివాసరావు అందిస్తున్న సేవలను జిల్లా జడ్జి అభినందించారు. ట్రస్ట్ చైర్మన్ రవి, డాక్టర్ టీవీ పుల్లంరాజు, బాలస్వామి, అల్వాల రామనాథం, పరిపూర్ణాచారి, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

సింగరేణి అధికారుల వాహనాల అడ్డగింత

సత్తుపల్లిటౌన్, ఫిబ్రవరి 13: సింగరేణి సైలోబంకర్ కాలుష్యంతో ప్రాణాలు కోల్పోతున్నాం, మమ్మల్ని రక్షించండి మహాప్రభో అని నాలుగు రోజులుగా నిరవధిక ధర్నా చేస్తున్నా పట్టించుకోకపోవడంతో విసిగిపోయిన అంబేద్కర్‌నగర్, బీసీకాలనీ వాసులు గురువారం జేవీఆర్ ఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ ప్రహ్లాద్ వాహనాన్ని నిర్బంధించారు. ఐదు రోజులుగా శాంతియుతంగా నిర్వహిస్తున్న ధర్నా శుక్రవారం నుంచి ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కారు పల్టీ.. యువకుడు మృతి

కారేపల్లి, ఫిబ్రవరి 13: కారు పల్టీ కొట్టి యువకుడు మృతిచెందిన ఘటన గురువారం మండలంలో చోసు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు పట్టణం బీఆర్ఎస్ నాయకుడు దేరంగుల పోశం కుమారుడు సాయి (28)హైదరాబాద్ నుంచి మరో ఇద్దరితో కలిసి స్వగ్రామానికి కారులో వస్తున్నాడు. మండల పరిధిలోని ఇల్లెందు, ఖమ్మం ప్రధాన రహదారిపై సీతారాంపురం-శాంతినగర్ మార్గమధ్యలో వారు ప్రయాణిస్తున్న కారుకు అడ్డుగా వచ్చిన కుక్కలను తప్పించబోయి అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో సాయి అక్కడిక్కడే మృతిచెందగా మిగతా ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను ఇల్లెందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పరికరాల కోసం దరఖాస్తులు

వైరాటౌన్, ఫిబ్రవరి 13: వైరా నియోజకవర్గ కేంద్రంలో ఐసీడీఎస్ ఏలిమికో సంస్థ ఆధ్వర్యంలో వయోవృద్ధులు, దివ్యాంగులకు ఉచిత పరికరాలు అందజేసేందుకు అవగాహన క్యాంపు శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి వందలాది మంది దివ్యాంగులు, వృద్ధులు హాజరై పరికరాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. జిల్లా వికలాంగుల సంక్షేమ అధికారి రాంగోపాల్‌రెడ్డి, సీడీపీవో బాలరత్రిపుర సుందరి, లయన్స్ ఫస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పాల్గొన్నారు.

వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షుడు లయన్ తోటకూర శ్రీకాంత్, వైరా క్లబ్ అధ్యక్షుడు లయన్ చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో క్యాంపుకు విచ్చేసిన వయోవృద్ధులు వికలాంగులకు 500 మందికి అన్నదానం చేశారు.

పోలింగ్ కేంద్రాలపై సందేహాలు ఉంటే తెలపాలి

బోనకల్లు, ఫిబ్రవరి 13: స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా పోలింగ్ కేంద్రాలపై సందేహాలు ఉంటే తెలియజేయాలని ఎంపీడీవో రురావత్ రమాదేవి కోరారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు. పారా ప్రసాద్, వెంగళ కనకయ్య, యంగల ఆనందరావు, ఆకిన పవన్, జంపాల రవి, సురేష్ పాల్గొన్నారు.

వేంసూరు, ఫిబ్రవరి 13: స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఎంపీడీవో పరిమి రాజారాం తెలిపారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులతో సమావేశం నిర్వహించారు. ఇన్‌చార్జి తహసీల్దార్ బాజ్జిప్రసాద్, ఎస్సై వీరప్రసాద్, ఎంపీవో రంజిత్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధి బాధితునికి సాయం

మధిర, ఫిబ్రవరి 13: మధిర మున్సిపాలిటీలోని 12వ వార్డుకు చెందిన కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న గద్దల అఖిల్‌కు మెరుగైన వైద్య చికిత్స కోసం దాతలు ముందుకు వచ్చి రూ.51 వేలు ఆర్థిక సాయాన్ని గురువారం అందజేశారు. అఖిల్ అనారోగ్యం పాలై ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న దాతలు రాజకీయ నాయకులు మొండితోక సుధాకర్, చెరుకూరి నాగార్జునరావు, మేదరమెట్ల నవీన్, కొత్తపల్లి తిరుపతిరావు, గుంటూరు రమణారావు, చెరుపల్లి శ్రీధర్ మిత్రబృందం ఆర్థికసాయం చేసేందుకు ముందుకు వచ్చారు.

మొక్కజొన్న పైర్లను పరిశీలించిన ఆత్మ కమిటీ చైర్మన్

బోనకల్లు, ఫిబ్రవరి 13: మండలంలోని ఆళ్లపాడు, నారాయణపురం సాగర్‌కాలువల ప్రాంతంలో సాగుచేసిన మొక్కజొన్న పైరును మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాగు నీరు అందని పక్షంలో అధికారులతో మాట్లాడి చివరి భూములకు నీరు అందిస్తామని తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు: సీపీ

ఖమ్మం, ఫిబ్రవరి 13: రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు సీపీ సునీల్‌దత్ గురువారం తెలిపారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. వేగాన్ని నియంత్రించేందుకు 150 సోలార్ బ్లింకింగ్ బారికేడ్లు, ఎవిడెన్స్ ఆధారిత పోలీసింగ్ కోసం ప్రతి పోలీస్ స్టేషన్‌కు కొత్తగా రెండు కంప్యూటర్ ట్యాబ్‌లు అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. 10 డిజిటల్ కెమెరాలు, 27 బ్రీత్ ఎనలైజర్ పరికరాలు, 60 కంప్యూటర్ ట్యాబ్‌లు, రెండు స్పీడ్ లేజర్ గన్నులు సహా ఇతర పరికరాలను అందుబాటులో తీసుకొచ్చినట్లు వివరించారు.

మల్లీడి కుటుంబానికి పరామర్శ


నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కందాళ

కూసుమంచి, ఫిబ్రవరి 13: మండలంలోని చేగొమ్మ గ్రామంలో ఇటీవల మరణించిన మల్లీడి నర్సయ్య కుటుంబాన్ని మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి గురువారం పరామర్శించారు. నేలకొండపల్లి మండలంలో పలు కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే కందాళ పరామర్శించారు. వారివెంట నాయకులు బెల్లం వేణు, ఇంటూరి శేఖర్, ఉన్నం బ్రహ్మయ్య, వేముల వీరయ్య, ఆసీఫ్ పాషా తదితరులు ఉన్నారు. నేలకొడపల్లి మండలం సదాశివపురంలో క్యాన్సర్ బాధితురాలు బీమాల శిరీషకు కందాళ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పాలడుగు ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించారు.

పుల్లమ్మ మృతికి నివాళి


పుల్లమ్మ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కమల్‌రాజు

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 13: మండలంలోని రేమిడిచర్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బత్తుల పుల్లారావు సతీమణి పుల్లమ్మ ఇటీవల మృతిచెందింది. గురువారం జడ్పీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి లింగాల కమల్‌రాజు మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించారు. ముందుగా పుల్లమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. బీఆర్ఎస్ నాయకులు యన్నం శ్రీనివాసరెడ్డి, కవిత, శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, తిరుపతిరావు, నరసింహారావు, కృష్ణారెడ్డి, సాంబశివరావు, రాంబాబు, నాగరాజు, అశోక్ ఉన్నారు.

మాజీ ఎంపీటీసీని పరామర్శించిన రాకేష్‌రెడ్డి


మల్లికార్జున్‌రెడ్డిని పరామర్శిస్తున్న రాకేష్‌రెడ్డి

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 13: మండల పరిధిలోని మీనవోలు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎస్ మండల నాయకుడు కుడుముల మల్లికార్జున్ రెడ్డి ఇటీవల మోకాలికి శస్త్రచికిత్స చేయించుకోవడంతో గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్‌రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. శీలం కవిత, యన్నం శ్రీశ్రీనివాసరెడ్డి, అధ్యక్షుడు శేగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణారావు, బొర్రా నరసింహారావు, హుస్సేన్, తోట శ్రీనివాసరావు, రామకృష్ణ, స్టాలిన్, కృష్ణారెడ్డి, తిరుపతిరావు, కాళేశ్వరరావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పెనుబల్లి, ఫిబ్రవరి 13: కూలీలతో వెళ్తున్న ఆటోను ట్రాక్టర్ ఢీకొట్టడంతో ఒక యువకుడు మృతిచెందగా, ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలైన ఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కందిమళ్లవారిబంజర గ్రామానికి చెందిన 13 మంది కూలీలు మొక్కజొన్న పిలకలు తొలగించేందుకు గురువారం ఆటోలో చండ్రుగొండకు బయల్దేరారు. నాయకులగూడెం గ్రామ సమీపంలో ఎదురుగా కంకర లోడ్‌తో వస్తున్న ట్రాక్టర్ ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న తుమ్మలపల్లి మురళీ, బత్తుల వెంకమ్మ, కంపా మూర్తమ్మ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు 108 కు సమాచారం ఇవ్వగా అక్కడకు చేరుకొని క్షతగాత్రులను పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన మురళీ ఆసుపత్రికి చేరుకున్న కొద్దిసేపటికే మృతిచెందాడు. మృతుడి తండ్రి మూడు నెలల క్రితం గుండెపోటుతో మృతిచెందాడు.

'16, 17 తేదీల్లో ఏఎంసీకి సెలవు'

రఘునాథపాలెం, ఫిబ్రవరి 13: ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు ఆది, సోమ వారాల్లో సెలవులు ప్రకటించినట్లు ఖమ్మం ఏఎంసీ గ్రేడ్-1 కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 16న ఆదివారం వారాంతపు సెలవు, 17న లింగమతుల జాతర సెలవు ప్రకటించినట్లు చెప్పారు. రైతులు ఈ విషయాన్ని గమనించి ఆ రోజుల్లో తమ పంట ఉత్పతులను మార్కెట్‌కు తీసుకురావద్దని సూచించారు. 15న శనివారం మిర్చి మార్కెట్‌లో కొనుగోళ్లు యథావిధిగా ఉంటాయన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I, JASTHI UDAYA BHARATHA LAKSHI as Written in passport corrected and change as JASTHI UDAYA BHARATHA LAKSHMI there after read my name as JASTHI UDAYA BHARATHA LAKSHMI
KMM

GOLD FINANCE

★మీ బంగారం మణప్పరం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916. స్పాట్ క్యాష్.
NT-337308

WANTED

★ **ప్రముఖ రియల్** ఎస్టేట్స్ ఆఫీసు, ఖమ్మం నందు అనుభవం కలిగిన డ్రైవర్స్, కారు డ్రైవర్‌గా పని చేయుటకు కావలెను. సంప్రదించవలసిన నెంబర్లు : 9985953170, 9640231009
KMM

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

అంగన్‌వాడీ కేంద్రానికి వితరణ

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 13: మండల కేంద్రమైన తిరుమలాయపాలెంలోని అంగన్‌వాడీ కేంద్రానికి ఆస్ట్రేలియాలో ఉంటున్న ఎన్ఆర్ఐ ఏలూరి రాహుల్ వితరణ ప్రకటించారు. కేంద్రానికి కుర్చీలు, విద్యుత్ మీటర్, పిల్లలకు పలకలను అంగన్‌వాడీ టీచర్ ఉప్పల గీతకు అందజేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మం, ఫిబ్రవరి 13: ఖమ్మం బుర్హాన్‌పురం సబ్‌స్టేషన్ మైక్రోవేవ్ ఫీడర్‌లో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఖమ్మం టూటౌన్ ఏఈఈ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల సబ్‌జైల్ రోడ్డు, బుర్హాన్‌పురం, మజ్దూర్‌కాలనీ, బస్‌డిపో రోడ్డు, మయూరిసెంటర్ ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు చెప్పారు.

విశ్రాంత ఉపాధ్యాయుడు మృతి

సత్తుపల్లి, ఫిబ్రవరి 13: విశ్రాంత వ్యాయమ ఉపాధ్యాయుడు, సత్తుపల్లి మండల గంగారం గ్రామ మాజీ సర్పంచ్ రాచమళ్ల కృష్ణమూర్తి గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన భౌతికకాయానికి ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం యూనిట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేశవ రెడ్డి, భద్రుద్దీన్‌తో పాటు, నాయకులు సాంబశివారెడ్డి, జీ.కృష్ణయ్య, బోడేపూడి బాబు, పీడీ రాజు, మధుసూదన్ రాజు సంతాపం తెలిపారు.

అనుచిత పోస్టులు పెడితే చర్యలు

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 13: సామాజిక మాధ్యమాల ద్వారా విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు చేసే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎర్రుపాలెం ఎస్సై పీ.వెంకటేష్